

# ఆశల నీడ

అటునుంచి వొచ్చే కార్లనన్ని ్టిసీ చూస్తూ నిలబడ్డాడు రవి. లీలకి ్న్న రెండు కార్లు రవికి తెలుసు. దూరాన్ని ంచే వాటిని గుర్తు పట్టగలడు.

లీల గురించి యెదురుచూస్త అలా నిలబడి యెంతోసేపు కాకపోయినా లీల అన్న టైము యింకా దాటకపోయినా సందేహంగా వుంది. లీల రాదు అనుకోటాని ఆస్కారం లేదు. గత రెండేళ్లుగా లీలతో గడుస్తున్న జీవితంలో వస్తానవి చెప్పి మా ేసిన రోజు రోజూ ఒక్కటి కూడా లేద అంతగా ఏదేనా అనుకోని పనివుంటే క సం వొచ్చి కనపడి విషయం చెప్పేనా వెడుతుంది. ఇవన్నీ తెలుసు... తెలిసే సం హం.


లీల మీద లీల రాకమీద కాదు సందేహం. తనమీద తనకే....తన వుద్దేశాలమీద....తన ఆశలమీ తనకే సందేహం.

నిలబట్టం....ఎదురుచూట్టం .... రావటం, రాకపోటం యిదికాదు....అసలు వీటన్నింటికీ యీ సందేహాలన్నింటికీ ఏదో మూలం వుందని స్తోంది రవికి మధ్య.

సబ్ కాన్షస్‌లోకి ఆలోచన పాకినంత మెత్తగా వొచ్చి రవి పక్కనే ఆగింది లీల డ్రైవ్ చేసుకొచ్చిన కారు. తలుపు తీసుకుని రవి ఫ్రెంట్ సీట్లో కూచునే లోపే అడిగింది లీల...."నిలబడి చాలా సేపైందా రవీ...." అని.

లేదన్నట్టు తలూపాడు. లీల గొంతులో ఆ మెత్తదనం, పలుకరింపులో ఆ మృదుత్వం మీద కూడా అప్పుడప్పుడు అనుమానంగానే వుంటోంది. హైసొసైటీ....నిత్యం వాళ్ళ మధ్య మెలగటంవల్ల వచ్చిందేమో, నిజంగా ప్రత్యేకంగా తనపట్ల కాదేమో అనిపించింది చాలాసార్లు రవికి.

వి. రాజారామమోహనరావు




కారు మరికొంత దూరం ముందుకెళ్లాక. ...."ఇవాళ ఏంచేద్దాం....రవీ ...." అనడిగింది లీల.

బదులేం చెప్పకుండా లీలవేపు చూశాడు. "ఏమో... ఏం చెయ్యటమో ..నీ యిష్టం" అన్నట్టుందా చూపు.

"నువ్వేమీ అనుకోలేదా" అంది.

లేదన్నట్టు తలూపాడు.

డ్రైవ్ చేస్తూనే టైము చూసింది. ఒంటిగంటన్నరైంది.

"భోజనం చేశావా" అంది. చేశానన్నట్టు తలూపాడు.

"ఏం....యివాళ మౌనవ్రతమేవిటి.... అబ్బాయి నోటమ్మట ఒక్క పలుకూ రావటం లేదు" అంది నవ్వుతూ.

అవునన్నట్టు తలూపుతూ తనూ నవ్వాడు రవి. అలా నవ్విన నవ్వు మామూలుగా మారటానికి, మామూలు సంభాషణకి లీల మార్చటానికీ యెంతోసేపు పట్టలేదు ఇమిడియట్ ప్రోగ్రాం తేల్చుకోటానికీ యెంతోసేపు పట్టలేదు. ముందు ఏదేనా రెస్టారెంట్‌కి వెళ్ళి లైటుగా ఏదేనా తినటం....ఆ తర్వాత గెస్ట్ హౌస్‌కి వెళ్ళటం. ఆ తర్వాత ప్రోగ్రాం.... ఆ తర్వాత.

*　　　*　　　*

ఆ గెస్ట్‌హౌస్, అందులో గది, గదిలో మెత్తటి విశాలమైన డన్‌లప్. డబుల్‌బెడ్, కుర్చీలు, తివాసీలు, కర్టెన్లు... అందమైన ఆ వాతావరణం, సౌకర్యం యివన్నీ యిష్టం రవికి. వాటిని అలా అమర్చిన లీల అభిరుచి అంటే యిష్టం. ఆ యింటివరకూ, ఆ గోడల మధ్యేనా తన దానిలాగా దగ్గరగా వుండే లీలన్నా యిష్టమే.

అందంగా, హుందాగా ఆడపులిలా నెమ్మదిగా వొళ్ళు విరుచుకుంది విశాలమైన ఆ పక్కమీదకి చేరిన లీల. ఆ విరుపులో ఆహ్వానం, అంతర్లీనంగా సమ్మతి తెలియచెయ్యటం రవికి అనుభవంలో లేనివేం కావు.

"అడగనా....అడిగి తేల్చేసుకోనా...." అనుకున్నాడు రవి. తనని తను కండిషన్ చేసుకుంటున్నట్టు మనసుకి తెలుస్తూనేవుంది. ఇలా లీలని అడిగి విషయం తేల్చేసుకోవా లనుకోటం మొదటిసారేం కాదు. చాలాసార్లు తలెత్తిన వుద్దేశమే అది 'ఏమిటి అడగాలి ఎలా అడగాలి....' అని కూడా చాలాసార్లు సాగింది ఆలోచన.

'మన పెళ్ళెప్పుడు....' అనడగాలా. సాధారణంగా యిలాంటి అనుభవమప్పుడు, యీ అనుభవాన్ని ఆసరాగా చేసుకుని చాలామంది ఆడపిల్లలడిగే ప్రశ్న. మగవాడిగా, కనీసం యీ నాలుగ్గోడల మధ్యేనా తనకి ఆధిక్యత లభిస్తున్న యీ సమయంలో అలా అడగటం యెలా. పోనీ....'మన ఫ్యూచర్ గురించి ఏం ఆలోచించావు లీలా....' అనడగాలా. అలాగా అడగలేడు. ఈ మాటల్లోనే అనికాదు. యీ సమయంలోనే అనికాదు. ఏదోరకంగా అడగచ్చు. కానీ అలా సూటిగా అడగలేని బలహీనత, ఏదోజరిగి ఏదో దూరమవుతుందేమో నన్న బెంగ రవి మనసులో గూడు కట్టుకున్నాయి. 'ఏదీ అడిగే అవసరం లేకండానే, లీలే తనంతగా తను మేరేజి ప్రపోజ్ చేసి, పెళ్ళిరోజు నిర్ణయించేస్తే ఎంత బావుణ్ను' అన్న ఆశకూడా వుంది రవి మనసులో.

ముఖ్యంగా కళ్ళెదురుగా లీల అలా కనబడుతున్న ఆ క్షణంలోనేనా శరీరం ఆలోచన ఒకవైపోతే యెంత బావుణ్ణనిపించింది.

కదలకుండా నిలబడున్న రవివేపు ఓ క్షణం చూసి, పక్కమీంచి తనే కదిలి రవి చేయి పుచ్చుకుని దగ్గరికి లాగింది లీల.

పావురాల స్పర్శలా మెత్తగా, చల్లగా వున్న లీల శరీరం దగ్గరవుతున్న కొద్దీ రవి శరీరంనుంచి ఆలోచన క్రమేపీ దూరమైంది.

గడుస్తున్న ప్రతిక్షణం, ఏ ఆలోచనా లేకండా తృప్తిగా, ఆనందంగా మారుతున్న ఆ అనుభవం, తన శారీరక మానసిక స్పందన....అన్నీ తెలుస్తూనే వున్నాయి. ఆ సమయం....లీల....లీలలోని ప్రతి అణువూ ఏదీ అయిష్టమైంది కాదు. అందుకే ఆ జీవితంలో ఎలాగేనా స్థిరపడాలన్న ఆతృత రవికి.

లీలమీద యీ యిష్టం యీనాటిదికాదు. కాలేజీలో బియ్యే చదివిననాడూ వుంది. ఆ రోజుల్లో తన జీవితం ఏమిటో, ఆర్థికంగా తన స్థితిగతులకి మరో ధ్యాసేం లేకుండా చదువుమీదే తన మనసుని లగ్నం చెయ్యటం ఎంత అవసరమో తెలిసినా లీల గురించిన తలపులు రవి మనసుని కమ్ముకోక మానలేదు. వెర్రిగా లీల వెనకాలే పడి తిరక్కపోయినా, కనిపించినప్పుడు, తలపులో మెదిలినప్పుడు మనసు మరింతగా స్పందించినట్టుండేది. కార్లల్లో తిరిగే పై కుటుంబం మనిషైనా మామూలుగా, సాదాగా అందరితో కలిసిపోయే లీల తత్వం అంటే ఎక్కువ యిష్టంగా వుండేది. కలివిడిగా మాట్లాడుకోటం, కలిసిమెలిసి గడపటం వున్నా ఆ పరిధి దాటి రావటానికి వో రకంగా అప్పుడు భయపడ్డాడు రవి. వ్యక్తిగతమైన తన ఆశకన్నా సమాజంలో తను ఏదోరకంగా స్థిరపట్టం, ఏదో సాధించటం వీటిమీదే దృష్టి ఎక్కువగా వుండేది. ఆ దృష్టివల్లే తనకి లీలకి మధ్యనున్న దూరం స్పష్టంగా తెలుస్తూండేది.

క్లాస్‌మేట్సు చాలామందిలాగే లీల పెళ్ళికి రవీ వెళ్ళాడు. అక్కడ ఆ పెళ్ళి జరుగుతున్నంతసేపూ తన మనసులోనే అనుభవించిన యిరుకు, అసహనం చాలా రోజుల వరకూ గుర్తొస్తూనే వున్నాయి.

కాలేజీ జీవితం అయిపోయిన ఏడాదిన్నరకి అనుకోకుండా తిరిగి కనిపించింది లీల రవికి. జీవితంలో చాలా రకాలుగా వోపిక, ఆశ తగ్గిన రవికి ఆ సమయంలో లీలతో తిరిగి కలయిక వుత్సాహాన్నే యిచ్చింది. రవికి

సరైన వుద్యోగం లేని ఆ సమయంలో లీలే తన ప్రాపకంతో వుద్యోగం యిప్పించింది. యీనాడు తల్లికి, రవికి రోజు గడవటానికి గతంలోలా యిబ్బందిలేదు. ఆర్థికంగా ఒత్తిడీ లేదు. సరదాలు, షికార్లు, తీరిక సమయం వుత్సాహంగా గడపటానికీ లీల తోడు ఎలాగా వుంది.

ఇద్దరూ కలిపి గడిపిన యీ రెండేళ్ళలో తన మనసుకి సంబంధించినం వరకూ లీల చెప్పినవాటిల్లో తరచుగా రవికి గుర్తొచ్చేవి రెండు.

భర్తగురించి చెపుతూ.... యింక నాకూ అతనికి పొసగదు....అతని యిష్టాయిష్టాలకి నన్నొక మెట్టులా వుపయోగించుకోవాలనుకునే ఆ పద్ధతీ అతనూ అంటే నాకు అసహ్యం...." అంది వోసారి. లీల భర్త స్టేట్స్‌కు వెళ్ళి అప్పటికే వంరెండేళ్ళయింది. ఎప్పుడు వస్తాడో, అసలు వస్తాడో రాడో లీలక్కూడా తెలిసినట్టులేదు.

"ఎక్కువగా ఎవరి ధోరణి పట్టించుకోకుండా, నీవరకు నువ్వంటూ క్లాసులో బ్రిలియంట్‌గా వుండే నువ్వంటే నాకు అప్పుడూ యిష్టం వుండేది. ఐ లైక్ యు...." అని మరోసారి అంది లీల.

లీల అన్న మాటలే రవి అనుభవాన్ని ఆశలరూపంలోకి మార్చాయి.

భర్త విషయం తొందరగా తేల్చేసుకోమని లీలతో చెప్పాలని రవి ప్రయత్నం. ఆ వుద్దేశం నీడలోనే ఎన్నో సందేహాలు, భయాలు. కాస్సేపు ఇరుగ్గా, కాస్సేపు రిలీఫ్‌గా రవికి రోజులు గడుస్తూనే వున్నాయి.

"ఏమిటో యీ మధ్య నీలో నీకే ఆలోచన యెక్కువైపోయింది .... యింత దగ్గరగా వుంటున్నా నాతో చెప్పటానికి నీకు సందేహమే...." అంది పక్కనే పడుకున్న రవి వేపు తిరుగుతూ లీల.

"అబ్బే .... అలాంటిదేం లేదే ...." అన్నాడు రవి. తను అలా అంటం, దాని వెనక అబద్ధం లీల గ్రహించగలదని రవికీ తెలుసు. "అయినా నేనెందుకు చెప్పాలి.... యిద్దరి మధ్యా వున్న అడ్డేమిటో కావల్సిందేమిటో లీలకి మాత్రం తెలియదా...." అనిపించింది రవికి.

పక్కమీంచి, లీలపక్కనుంచి నెమ్మదిగా లేచాడు. లేస్తూంటే మంచానికి యెదురుగా వున్న అద్దంలో నగ్నంగావున్న యిద్దరి ప్రతిరూపాలు కనిపించాయి. 'ఇలా శరీరాలున్నంత నగ్నంగానూ, నిజంగానూ జీవితం వుంటే యెంత బావుణ్ను....' అనిపించింది రవికి.

సిగరెట్ వెలిగించుకుంటూ, వెనక్కితిరిగి మంచంమీది లీలవేపు చూశాడు. అప్పుడే లీల కప్పుకుంటున్న రోజ్ కలర్ బెడ్ కవర్ పూర్తిగా ఆ శరీరాన్నింకా దాచెయ్యలేదు.

యెత్తుగా అంతస్థులా వున్న ఆ మంచం, విశాలమైన పక్క, ఆ రోజ్‌కలర్ బెడ్ కవరు....దాని చాటుగావున్న లీల....అన్నింటినీ చూస్తూ .... 'యింపాసిబుల్....వొదులుకోలేను .... వొదులుకోటం నావల్ల కాదు....' అనుకున్నాడు రవి.

"యెందుకా సిగరెట్లు....లేని అలవాటు అనవసరంగా అవుతుందేమో...." అంది లీల. యెప్పుడోకాని సిగరెట్టు కాల్చడు రవి.

రవేం మాట్లాడలేదు. అలాగే నిలబడ్డాడు. లీలే మరి కాస్సేపటికి నెమ్మదిగా లేచి పక్కదిగింది. దిగి రవి దగ్గరగావొచ్చి...."నువ్వెందుకో బాగా డల్‌గా వున్నావు....కాస్సేపు యెటేనా బైటికెడదాం...." అంది.


*With Diwali greetings from :*

**COMMERCIAL ADVERTISING AGENCIES**


**SPECIALISTS IN RADIO PUBLICITY**

★

*Head Office :*
Anjaneyaswami Temple St.
Punnammathota
Vijayawada - 520 010
Phone : 75155

*Branch Office :*
13/15 Sivagnanam Road
T. Nagar
Madras - 600 017
Phone : 442552

**R. SAMBASIVA RAO**




రవికీ కాస్సేపు బైటి ీళ్ళాలనే వుంది.

"యెక్కడికెడదాం...." అ ్నడు.

"నేం చెపుతాగా....ముందు ్రస్-చేసుకో." అంది లీల టైము చూస్తూ.

ఇద్దరూ తయారై బైటిక ్చేప్పటికి మరో పావుగంట పట్టింది.

ఇద్దరూ కారెక్కాక "ం వాళ ఇన్‌డోర్ స్టేడియంలో బాక్సింగ్ ఫైన ్ వుంది. సరదాగా వెళ్ళిచూద్దాం...." అ ి లీల.

దారిలో ఆగి యిద్దరూ కా ు తాగి స్టేడియం చేరేటప్పటికి పోటీ మొద ంది. ఇద్దరూ కూచున్నాక పక్కవాళ్ళని అడిగితే 'ఫస్ట్ రౌండే....'నని చెప్పారు.

"ఇదిగో యిటువేపు ొంచం నల్లగా వున్నాడు చూడు అతను విల్స ్....నా ఫ్రెండ్ జిమ్మీ లేదు దాని ఫ్రెండ్.. లాస్టియర్ యీ పోటీల్లో అతనే టైటిల్ గెలు ుకున్నాడు...." అంది లీల.

'అలాగా' అన్నట్టు తలు పాడు రవి.

"ఈసారి టైటిల్ ఎవరు ెలుచుకుంటారో చూడాలి, ఎక్సయిటింగ్....వ ంద రూపాయలు పందెం కట్టుకుందాం మ సరం....యెవరు గెలుస్తారో చెప్ప...." ంది.... లీల వుత్సాహంగా.

గెలిచినా వోడినా యి ువేపూ డబ్బు పెట్టేది లీలే. అయినా లీలకి దో సరదా అని తెలుసు రవికి.


పోటీలోవున్న ఇద్దర్నీ ప క్షగా చూశాడు. నల్లగా బలంగా రెండో అత కన్నా దృఢంగా వున్నాడు విల్సన్. రెండో తను యెర్రగా వుత్సాహంగా వున్నాడు. ను యెవరివేపు మొగ్గుచూపాలా అని వో ణం ఆలోచించాడు రవి. యెందుకో యె రటి అతనిమీదే పందెం కాయాలనిపించింది వికి. అలా అని పింగానే తన ఛాయిస్ లీలకి చెప్పాడు.

మొదటి రెండు రౌండ్స్‌లోనూ విల్సన్ ఆధిక్యతే కనిపించింది. వుత్సాహంగా తప్పట్లు కొట్టింది లీల. ఆ తర్వాత జరిగిన రౌండ్స్‌లో రెంింటిలో యెర్రటి అతను యెక్కువ పాంయింట్స్ స్కోర్‌చేస్తే కొంచం రవికీ వుత్సాహం పుట్టింది. చివరికి టైటిల్ విల్సన్‌కే దక్కింది. అదిచూసి..."సోసారీ....రవీ...." అం లీల. బలవంతంగా నవ్వుతెచ్చుకుని నవ్వాడు రవి. యెక్కడో అంతర్గతంగా దెబ్బ తగిలినట్టు తనకీ ఆ పోటీకి ఏదో సంబంధం వున్నట్టు అనిపించింది రవికి.

పోటీ అయిపోయాక విల్సన్ ప్రత్యర్థికి షేక్‌హాండ్ యిస్తూ, వోదార్పుగానో, స్నేహంగానో, వుత్సాహం యివ్వటంకోసమో మొత్తానికి యెర్రటతని భుజంతట్టాడు ఆప్యాయంగా.

ది చూస్తున్న రవి చెయ్యి మృదువుగా అంటుకుని...."యింక వెళ్దాం రా రవీ...." అం లీల.

ఇద్దరూ తిరిగి కారెక్కి కొంతదూరం వచ్చేవరకూ ఏం మాట్లాడుకోలేదు. చూపిన




పోటీ గురించి మాట్లాడాలని వున్నా లీల మాట్లాడకుండా మనసులోనే దాచుకుంటో దేమో, అన్న అనుమానం వొచ్చింది వో క్షణం రవికి.

ఇద్దరూ ఆ రాత్రి మరికొంతసేపు కలిసి గడిపి మామూలుగా విడిపోతున్నప్పుడు రవిని అడిగింది లీల. "రేపు ఆఫీసు అయ్యాక ఫోన్ జేస్తావా...."

చేస్తానన్నట్టు తలూపాడు రవి.

లీల లేకుండా వొంటరిగా వున్న రవిని తిరిగి అసహనం కమ్ముకోటం మొదలెట్టింది. యీ ఆశలు, అనుమానాలు నీడల్లా తన్నింకెంత కాలం ఆరాటపెడతాయో అనిపించింది రవికి. పోటీ చివర్న ప్రత్యర్థి భుజం వోదార్పుగా తట్టిన విల్సన్ గుర్తొచ్చాడు...లీల గుర్తొచ్చింది.

'అంతే. నాకు నేనే జీవితంలో వుత్సాహం తెచ్చుకోవాలి....తొందరపడకుండా వోర్పుగా వుంటే నా అదృష్టాన్ని టైమే డిసైడ్ చేస్తుంది....' అనుకున్నాడు.

టైము, అదృష్టమే అనుకున్నాడు తప్ప. తన ఆశకి మూలం యేమిటో, కేంద్రం ఏమిటో ....దేనివల్ల లీలని, డబ్బునుంచి హోదా నుంచి, ఇతర సుఖాలనుంచీ వేరుచేసి చూస్కోక పోతున్నాడో రవి ఆలోచనలోకి రాలేదు. ప్రయోజనం రంగుపోగొట్టుకోలేని తన కోరిక దేని నీడలో బలం పుంజుకుని యిలా ఆరాటపెడుతోందో...యీ విషయంలో లీల ఎందుకు వుదాసీనంగా వుందో....తమిద్దరినీ, నిజంగా చేరువకానివ్వకుండా అడ్డుపడుతున్న అంతరం ఏమిటో, ఆశల నీడలో మునిగిపోయిన జీవితం రవిని ఆలోచించనివ్వలేదు. ★